విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శనివారం 21 డిసెంబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00

## సీఎం రేవంత్ రెడ్డికి మంచిర్యాల ప్రజల పాలాభిషేకం



**మన వార్త** మంచిర్యాలను మున్సిపల్ కార్పొరేషన్ గా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు పాలభిషేకం చేశారు.రాష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్ణయాన్ని అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. దీంతో ఈ నిర్ణయంపై మంచిర్యాల ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మంచిర్యాల పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎంతో కృషి చేశారని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఈ నిర్ణయం పై పట్టణ ప్రజలు సీఎం, ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్ బిల్లులుచెల్లించాలి




**మన వార్త** పంచాయతీల్లో మాజీ సర్పంచులు సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేపట్టారని, ఇప్పటికి పెండింగ్ బిల్లులు చెల్లించలేదని సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు.అసెంబ్లీలోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చాంబరులో ఆయనను కలిసి వినతి పత్రం అందిచారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూమాజీ సర్పంచులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలోపే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధు సూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## పంజాగుట్టలో స్కూటీని ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్

# బీటెక్ విద్యార్థి మృతి





**మన వార్త** పంజాగుట్టలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీ పై కాలేజీకి వెళ్తున్న ఇద్దరు బీటెక్ విద్యార్థులను అతివేగంతో ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో లోకేష్ ( 20) బీటెక్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ బస్సును అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పంజాగుట్ట పోలీసులు. డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.

## పెట్రేగిపోతున్న ప్రైవేటు వడ్డీ వ్యాపారులు




**మన వార్త** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు వడ్డీ వ్యాపారులు విజృంభిస్తున్నారు.కొందరు విచ్చలవిడిగా దందాను కొనసాగుతూ అప్పులు తీసుకున్న వారి రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారు. ఇష్టారాజ్యంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ అనేక మంది జీవితాలతో చెలగాటమాడుతున్నారు. గ్రామాల్లో బ్రోకర్లను నియమించుకొని అడ్డూ అదుపు లేకుండా వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. వడ్డీలకు చక్ర వడ్డీలు విధిస్తూ సామాన్యుల నడ్డి విరిస్తున్నారు. ఫైనాన్స్ కంపెనీలు అన్నింటికీ అన్ని రకాల అనుమతులతోనే నడుస్తున్నాయని తెలుస్తోంది. వీటితోపాటు అనధికారంగా వందలాది మంది వడ్డీ వ్యాపారులు వెలిశారు. ఫైనాన్స్ కంపెనీల్లో కొన్ని నిబం?ధనలను అతిక్రమించి అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. వీరితోపాటు అనధికార వ్యాపారులు కూడా ఇదే తరహాలో అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నట్టు తెలుస్తోంది. ప్రజల అవసరాన్ని ఆసరా చేసుకొని వారి జీవితాలను మరింత దుర్భరంగా మార్చుతు న్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ అక్రమ వ్యాపారంలో ప్రము ఖంగా గిరిగిరి పేరుతో నడిపించేది సామా న్యులకు మరింత కఠినతరంగా ఉంది. దీని బారిన పడిన వారు ఆర్థికంగా కోలుకోని పరిస్థితి నెలకొంది. అప్పులు తీసుకున్న వారు రోజురోజుకూ అగాధంలో పడటం తప్ప బయట పడే మార్గం ఉండదు. ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బీజేపీ,కాంగ్రెస్ ఎంపీల మధ్య తోపులాట





**మన వార్త** పార్లమెంట్ ఆవరణలో బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు చేపట్టిన పోటాపోటీ నిరసనలు ఉద్రిక్తతకు దారి తీశాయి. అంబేద్కర్‌ను అవమానించింది కాంగ్రెస్సే అంటూ బీజేపీ ఎంపీలు, కాదు.. కాదు బీజేపీ నేతలే అవమానించారంటూ కాంగ్రెస్ ఎంపీలు.. పార్లమెంట్ లోని మకర్ ద్వార్ ముందు గురువారం నిరసన చేపట్టారు. ఈ క్రమంలో ఇరు పార్టీ నేతల మధ్య తోపులాట జరిగింది. దీంతో బీజేపీ ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముఖేశ్ రాజ్‌పూత్ కిందపడిపోవడంతో తలకు తీవ్ర గాయ్యాలయి. వీరిని తోటి బీజేపీ ఎంపీలు రామ్?మనోహర్ లోహియా హాస్పిటల్‌కు తరలించి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నెట్టేయడంతోనే తమ ఎంపీలకు గాయాలయ్యాయని బీజేపీ సభ్యులు ఫైర్ అయ్యారు. కాగా, తాము పార్లమెంట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే.. బీజేపీ ఎంపీలే అడ్డుకున్నారని కాంగ్రెస్ సభ్యులు తెలిపారు. అధికారపక్ష ఎంపీలే మల్లికార్జున ఖర్గే, రాహుల్?ను తోసేశారని మండిపడ్డారు. ఖర్గే కిందపడిపోవడంతో ఆయన మోకాళ్లకు గాయాలయ్యాయని తెలిపారు. పార్లమెంట్ ఆవరణలోని కెమెరాలను పరిశీలిస్తే అసలేం జరిగిందో తెలుస్తదని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ వైఖరిని ఖండిస్తూ బీజేపీ ఎంపీలు లోక్?సభ స్పీకర్ ఓం బిర్లాతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇక కాంగ్రెస్ ఎంపీలంతా.. బీజేపీ సభ్యుల వైఖరిని ఖండిస్తూ లోక్?సభ స్పీకర్?కు కంప్లైంట్ చేశారు. తాను కిందపడిపోవడంతో మోకాళ్లకు గాయాలయ్యాంటూ ఫిర్యాదులో ఖర్గే పేర్కొన్నారు. కాగా, పార్లమెంట్ ఆవరణలో జరిగిన తోపులాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరా తీశారు. ఈ మేరకు మోదీతో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు భేటీ అయ్యారు. అసలేం జరిగిందో ఆయనకు వివరించారు. తర్వాత గాయపడిన ఎంపీలతో మోదీ ఫోన్?లో మాట్లాడారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ప్రజలను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

## : ఎస్పీ రోహిత్ రాజు




ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ బి. రోహిత్ రాజు పోలీస్ ఆఫీసర్లను ఆదేశించారు. హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్‌లో పోలీస్ అధికారులతో గురువారం నిర్వహించిన క్రైం రివ్యూ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్? వేడుకలు జరిగేలా చూడాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ మీటింగ్‌లో డీఎస్పీలు చంద్రభాను, రవీందర్, మల్లయ్య స్వామి, సీఐలు శ్రీనివాస్, రమాకాంత్, ఐటీ సెల్? నాగరాజు పాల్గొన్నారు.


### మంచిమాట

కష్టాలను చిరునవ్వుతో, ఒత్తిడిని మనోబలంతో, విమర్శలను ఆత్మవిశ్వాసంతో అధిగమించడమే విజయం.

## ఆత్మీయా పెంపుడు శునకానికి ఘనంగా బారసాల...

**జగిత్యాల, డిసెంబర్ 20 (మనవార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన అయ్యోరి సుధాకర్ రేవతి దంపతుల సీజ్ జాతికి చెందిన పెంపుడు శునకం 5 శునక పిల్లలకు జన్మనించింది. ఈ సందర్భంగా ఆ దంపతులు శునకాలను ఉయ్యాలలో పడుకో బెట్టి పాటలు పాడుకుంటూ ఘనంగా భారసాలను నిర్వహించి వచ్చిన అథితులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యోరి రాజ్ భగత్, రేవతి, హరిప్రియ, అనూష, గుండేటి బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## బలగం ఫేం పస్తం మొగిలయ్య మృతి తీరనిలోటు



**జగిత్యాల ,డిసెంబర్ 20 (మన వార్త ప్రతినిధి సాకేత)**
తెలంగాణ జానపద కళాకారుడు, బలగం చిత్రం ఫేం, తంబురా వాయిద్య కారుడు, గాయకుడు మొగిలయ్య అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందడం బాధాకరం ఆయన మృతి జానపద కళా రంగానికి తీరనిలోటు అని, ఆయన కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నాడు. ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవులు కళా కారులు అయిత అనిత, లక్కారాజు శ్రీ లక్ష్మీ, ఓదెల గంగాధర్, గాయకులు మల్లిక్ తేజ, మహిపాల్, అభి, డాక్టర్ శ్యామ్ సుందర్ ఉన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక భరోసా..



**–హాస్పిటల్ ఖర్చులకు 5000 రూపాయలు అందజేసిన కోడి ఉపేందర్..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 20 మన వార్త**
సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని రెండో వార్డుకు చెందిన తురకభద్రమ్మ భర్త తురక గోపయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కోడి ఉపేందర్ వారి కుటుంబ ఖర్చు నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికనికి తోడుగా ఆ కుటుంబం అనారోగ్యం పాలవడం చాలా బాదను కలిగిస్తుందని వారికి నావంతు సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గొల్ల గోపు గురుమూర్తి యూసఫ్ కంప గోపి మర్రిపల్లి కార్తీక్ కళ్యాణ్ రాంబాబు.

## రంగస్థల కళాకారుల ప్రతిభకు పురస్కారాలు



**హుజూర్ నగర్ డిసెంబర్ 20 మన వార్త**
రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం కళాకారులకు ప్రతిభా పురస్కారాలను ప్రముఖ కళా సంస్థ శివాని ఆర్ట్స్ హైదరాబాద్ వారు అందించారు. శివాని ఆర్ట్స్ 15వ వార్షికోత్సవం సందర్భంగా పౌరాణిక నాటక పోటీలు ఈనెల 12వ తారీకు నుండి ఈనెల 20వ తారీకు వరకు హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ స్టేడియం నాంపల్లిలో నిర్వహించారు. ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ శివాని ఆర్ట్స్ అధ్యక్షులు పరమేష్ ఆహ్వానం మేరకు 19వ తేదీ రాత్రి హుజూర్ న గర్ రంగస్థలం సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ కళాబృందం కళాకారులు ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివాని ఆర్ట్స్ సంస్థ వారు దొంతగాని సత్యనారాయణ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు అదేవిధంగా అద్భుత ప్రదర్శనలతో ప్రతిభను చాటుకున్న రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం కళాకారులకు ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా దొంతగాని సత్యనారాయణ మాట్లాడుతూ పౌరాణిక నాటక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు అభినందనలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించిన శివాని ఆర్ట్స్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కళాకారులకు గుర్తింపు కార్డులతో పాటు అర్హులైన కళాకారులకు పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే విధంగా నిర్వాహకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ కస్తాల వీరబాబు కళాకారులు భద్రాచలం కస్తాల రామకృష్ణ ములకలపల్లి శ్రీను ఉండేటి కిషోర్ దొంతగాని మణిదీప్ ఇట్టిమల్ల వినోద్ చెరుకుపల్లి గోపి మురళి దాసరి సుకన్య, బీరోలు అఖిల బీరోలు శ్వేత, సుష్మ తదితరులు పాల్గొన్నారు

## అగ్రహారం అంజన్న దేవాలయంలో హుండీ కౌంటింగ్..




**వేములవాడ డిసెంబర్ 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
శుక్రవారం రోజున హనుమాన్ దేవాలయం అగ్రహారం లో స్వామి వారి హుండీల కౌంటింగ్ లెక్కించగా 5మాసములకుగాను 417938 రూపాయలు వచ్చినవి తెలియజేశారు . ఇట్టి హుండీ లెక్కింపు కౌంటింగ్ లో పాల్గొన్నవారు ఆలయ ఈవో మారుతి, ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు నాగరాజు, సిరిసిల్ల సత్యసాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల పవిత్ర పండుగ క్రిస్మస్



**–మాజీ మంత్రి చంద్రశేఖర్...**

**జహీరాబాద్, డిసెంబర్ 20 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో ప్రీ క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ప్రజానికానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని, ఏసుక్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు గొప్ప పండుగగా చేసుకుంటారని అన్నారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని తీసుకురావాలని, ప్రజలంతా సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మండల అధ్యక్షులు మక్సుద్, రామలింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ముర్జల్, ఎఎంసి డైరెక్టర్ వంశీ, నాయకులు మొయిజ్, రాజ్ కుమార్, పాస్టర్లు రవి, రమేష్, బాబు, జైపాల్, పాల్ రాజ్ తదితురులు పాల్గొన్నారు.

## అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి...



**–అమిత్ షా రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి...**
**–జగిత్యాల బీఎస్పీ నాయకుల డిమాండ్...**

**జగిత్యాల డిసెంబర్ 20 మనవార్త ప్రతినిధి**
జగిత్యాల పట్టణ కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇటీవలే రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అంబేద్కర్ అని పొగడడం ప్యాషన్ అయిపోయిందని అంబేద్కర్ పేరుకు బదులు హిందు దేవుళ్ళను స్మరిస్తే స్వర్గానికి పోతారని మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షా తీరును వ్యతిరేకిస్తూ బిఎస్పి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బీఎస్పీ జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ దేశ హెూంశాఖ మంత్రి అమిత్ షా ఈ భూమి మీద కంటే స్వర్గలోక ప్రాప్తి కొరకు ఆ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని నీ కుటిల నీతిని ప్రదర్శించడం రాజ్యాంగాన్ని అవమానం పరచడమే అవుతుంది అన్నారు. మహనీయుడు రాసిన రాజ్యాంగం ద్వారానే ఆ అయోధ్య రాముడికే మోక్షం ఇచ్చాడు అంతేకాకుండా నీవు ఎలా పరిపాలన చేయాలన్నది ఏ దేవుడు చెప్పలేదని గుర్తు చేశారు. గుజరాత్ ప్రభుత్వం రాష్ట్ర బహిష్కరణ చేసిన సంగతి మరిచావా హెూం మంత్రిగా ఉన్నపుడే గుర్తు చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానించిన అమిత్ షాను పార్లమెంటరీ సభ్యత్వాన్ని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జగిత్యాల జిల్లా ఇన్చార్జి చిర్ర శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మణ్ (న్యాయవాది ) జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, కొత్తూరి శంకర్. ఉ ండడి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని అవమానించారు



**–హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బాబురావు..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 20 మన వార్త**
హుజూర్ నగర్ నియోజకవర్గం మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు, దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోనే అంబేద్కర్ విగ్రహం పూలమాల లేసి అంబేద్కర్ గాని స్మరించుకుంటూకేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని అవమానించడం పై నిరసన నిరసన తెలిపి అధ్యక్షుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగాన్ని అగౌరవపరిచింది. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే బీజేపీ నాయకులకు ఎంత ఏవగింపు ఉందో రాజ్య సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాటలు అంబేద్కర్ ఫ్యాషన్ అయిందు, అంబేద్కర్ కు బదులు దేవున్ని స్మరిస్తే స్వర్గానికి వెళ్తారు వింటే అర్థమవుతుంది అని అంటూ అమిత్ షా అంబేద్కర్ ని వివక్షతో మాట్లాడినట్టు రాజ్యసభలో మాట్లాడడం జరిగింది. హెూం మంత్రి మాటల్లో అంబేద్కర్ నామవాచికంపై వ్యంగం కనిపిస్తుంది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ నామవాచకాన్ని అవమానిస్తూ పార్లమెంట్ లో మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమేఅంబేద్కర్ ను అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమే అంబేద్కర్ పై గౌరవం లేదంటే దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై కూడా బీజేపీకి గౌరవం లేనట్టే దళితులకు రాజ్యాంగం రక్షణ కవచం అలాంటి రక్షణ కవచాన్ని తొలగించే కుట్ర జరుగుతుందని ఎన్నికల ముందే మేము స్పష్టంగా చెప్పాం అంబేద్కర్ ను ద్వేషించడం వరకు వెళ్ళడం భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక వాద భావజాలం మీద గొడ్డలి వేటు అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. వన్ నేషన్ వన్ ఎలక్షన్ వల్ల దేశ ప్రజల ప్రాథమిక హక్కు ఓటు హక్కు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఇట్టి మల్ల శీను ఇట్టి మల్ల బెంజిమెన్, జిల్లా కోకన్వీనర్ గొట్టేముక్కల రాములు, మండల అధ్యక్షుడు కామల్ల రాజా బొల్లెద్దు అరుణ్, పాలడుగు రాజు జెట్టి ప్రసాద్, మెండం పెద్ద లక్ష్మీనరసు రెంటాల నరసయ్య, లక్కమల్ల రాము, శ్రీనివాసపురం గ్రామ శాఖ అధ్యక్షుడు మరియు జై భీమ్ అధ్యక్షుడు కొల్లూరి నర్సయ్య మీసాల స్రవంతి నరసింహారావు, మెండెం అజయ్, ఒడిగా నాగార్జున, పోతపర్తిని శీను, దగ్గుపాటి లింగయ్య, ఇట్టి మల్ల వినోద్, గొబ్బి రాము, ఉదరి రంజిత్ కోల్లపూడి ప్రవీణ్ లింగాల అనిల్ బొల్లద్దు అంబేద్కర్, మాడుగుల దశరథ్ ఉండేటి బాబు, బాబురావు, జానకి రాములు సైదులు, బొలెద్దు నారాయణ దాసరి వినయ్ మెండెం అజయ్ పత్తిపాటి రమేష్ ఉండేటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా బొడ్డు గోవిందరావు నియామకం



**హుజూర్ నగర్ డిసెంబర్ 20 మన వార్త**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీ మంత్రి వర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశానుసారం మేరకు హుజూర్ నగర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అరుణ్ కుమార్ దేశ్ముఖ్ అధ్యక్షతన బొడ్డు గోవిందరావుకి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను మన కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ శ్రీ మల్లికార్జున శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో బలంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తానని రానున్న ఎన్నికల్లో మరియు సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తూ కేంద్ర రాష్ట్ర కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని రేపు డిసెంబర్ 28లో జరిగే కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి బాలాజీ. గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి పూతల జానయ్య రేపాకుల కోటయ్య కృష్ణారెడ్డి సైదిరెడ్డి అనివి రెడ్డిపులిచింతల అంజిరెడ్డి. మగ్బూల్ భాష. నాగ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల కళాకారుల ప్రతిభకు పురస్కారాలు



**హుజూర్ నగర్ డిసెంబర్ 20 మన వార్త**
రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం కళాకారులకు ప్రతిభా పురస్కారాలను ప్రముఖ కళా సంస్థ శివాని ఆర్ట్స్ హైదరాబాద్ వారు అందించారు. శివాని ఆర్ట్స్ 15వ వార్షికోత్సవం సందర్భంగా పౌరాణిక నాటక పోటీలు ఈనెల 12వ తారీకు నుండి ఈనెల 20వ తారీకు వరకు హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ స్టేడియం నాంపల్లిలో నిర్వహించారు. ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ శివాని ఆర్ట్స్ అధ్యక్షులు పరమేష్ ఆహ్వానం మేరకు 19వ తేదీ రాత్రి హుజూర్ న గర్ రంగస్థలం సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ కళాబృందం కళాకారులు ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివాని ఆర్ట్స్ సంస్థ వారు దొంతగాని సత్యనారాయణ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు అదేవిధంగా అద్భుత ప్రదర్శనలతో ప్రతిభను చాటుకున్న రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం కళాకారులకు ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా దొంతగాని సత్యనారాయణ మాట్లాడుతూ పౌరాణిక నాటక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు అభినందనలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించిన శివాని ఆర్ట్స్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కళాకారులకు గుర్తింపు కార్డులతో పాటు అర్హులైన కళాకారులకు పెన్షన్లు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ కస్తాల వీరబాబు కళాకారులు భద్రాచలం కస్తాల రామకృష్ణ ములకలపల్లి శ్రీను ఉండేటి కిషోర్ దొంతగాని మణిదీప్ ఇట్టిమల్ల వినోద్ చెరుకుపల్లి గోపి మురళి దాసరి సుకన్య, బీరోలు అఖిల బీరోలు శ్వేత, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను కేసులతో భయపెట్టాలనుకుంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం

**హుజూర్ నగర్ డిసెంబర్ 20 మన వార్త** హుజూర్ నగర్ పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు డైవర్షన్ పొలిటిక్స్ కు తెర లేపారని ఇందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులకు తెర లేపారని బీఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు, మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 14 సంవత్సరాల పాటు పోరాటం చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో నిర్బంధాలు అక్రమ కేసులను ఎదుర్కొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసే చిల్లర మల్లర రాజకీయాలతో భయపెట్టలేరన్నారు నిన్న లగచర్ల రైతుల పై నేడు కేటీఆర్ పై పెట్టే అక్రమ కేసులు ప్రభుత్వ వైఫల్యా నుండి ప్రజల దృష్టిని మళ్లించే డైవర్షన్ రాజకీయాలలో భాగమే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన కొనసాగుతుందని విమర్శించారు అంతర్జాతీయంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచే విధంగా అనేక పరిశ్రమలు ప్రాజెక్టులు ఐటి సంస్థలను తీసుకువచ్చి ఐటి కి కేరాఫ్ అడ్రస్ గా తీర్చిదిద్ది అనేక లక్షల మందికి ఉపాధి ఉద్యోగాలను సృష్టిస్తే నేడు సంవత్సర కాంగ్రెస్ పాలనలో సర్వనాశనం చేసిండ్రని ధ్వజమెత్తారు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారంతో అయన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని విజ్ఞులైన తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోబోరని తెలిపారు కేటీఆర్ తో పాటు బీఆర్ఎస్ నేతలపై పెట్టిన తప్పుడు కేసులు విరమించుకుని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మేధావులు ప్రజాసంఘాలు ప్రజాస్వామిక వాదులు ఇటువంటి అప్రజాస్వామిక విధానాలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలి..



**–జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారద దేవి..**

**హనుమకొండ జిల్లా డిసెంబర్ 20(మన వార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** ఈ నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం వరంగల్ మున్సిపల్ పరిధి లోని క్రిస్టియన్ కాలనీ, (లేబర్ కాలనీ) హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం, అక్కంపేట గ్రామాలలో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాల పనితీరును, లబ్ధిదారుల వివరాలను పొందుపరచు తీరును సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా సర్వేలో పూర్తిగా సేకరించిన లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని సర్వే అధికారులను ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల 2 బిహెచ్కెనోడల్ అధికారు లు రాజేందర్, జి రామ్ రెడ్డి , తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి , మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఆర్ ఐ సునీల్, ఆర్ ఓ శ్రీనివాస్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జైతెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం కు టేస్కబ్

## చైర్మన్ కొండూరు రవీందర్ రావు పరామర్శ



రాజన్న సిరిసిల్ల జిల్లా జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం తండ్రి ఈనెల 13 డిసెంబర్ 2024 రోజున అకస్మాత్తుగా మరణించినందున వారి యొక్క కుటుంబాన్ని టేస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు దోసల చంద్రం ఇంటికి వచ్చి దోసల రాములు (మోషే) 55 పుష్పంజాలి ఘటించి చంద్రం కుటుంబాన్ని కుటుంబ సభ్యులను దోసెల శ్రీకాంత్ దోసల లత దోసల జ్యోతి దోసెల నవనీత్ దోసల యశ్వంత్ దొసల భూమవ్వ ఓదార్చడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజు వీర్ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గంధడ పు రాజు నర్మల మాజీ గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు గంభీరావుపేట మండలం వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షుడు బండ రమేష్ మాలమానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు శ్రీనివాస్ బరిగేల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జహీరాబాద్, డిసెంబర్ 20 (మన వార్తా):** జహీరాబాద్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పరిశీలించారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశిలించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మొబైల్ యాప్ లో అర్హుల వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం రంజోల్ పరిదీ లో గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్‌ను సందర్శించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు బోజన వసతి కల్పించాలని వసతి గృహ అధికారికి సూచించారు. విద్యార్థిని లతో కలసి కలెక్టర్ బోజనం చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ రాంరెడ్డి, పురపాలక సంఘం కమిషనర్, తహసీల్దార్, ఎంపిడిఓ, పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్



**–తిప్పన విజయసింహారెడ్డి..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 20 మనవార్త**

హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలం పాత అప్పన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ ఉద్యమకారుడు మాజీ సర్పంచ్ కీ,శే,లింగనబోయిన రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడ జరిగింది. ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి రామకృష్ణ ఫోటోకి దండ వేసి వారి కుటుంబ సభ్యులకు రామకృష్ణ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పరామర్శించడం జరిగింది. మీ కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటామని ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి పీఏసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి మాజీ మార్కెట్ డైరెక్టర్ వీరయ్య గౌడ్ పిఏసిఎస్ డైరెక్టర్ శంకర్ నాయక్ అప్పన్నపేట మాజీ ఎంపిటిసి ఇసాక్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేదశ్రీ డిగ్రీ కళాశాలలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇల్లంతకుంట డిసెంబర్: 20 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లోని కళాశాల ఆవరణలో వేదశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బత్తిని ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ నూతన సంవత్సరంలో అలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అధ్యాపకులకు,విద్యార్థులకు,తల్లిదండ్రులకు ముందస్తు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏనుగుల శ్రీనివాస్,చిలుకల రమణ రెడ్డి,కాసుపాక మౌనిక పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ డిసెంబర్ 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

జనవరి మొదటి వారంలో కరీంనగర్ కు వస్తానని ముఖ్యమంత్రి హామీ. రాజేందర్ విన్నపానికి సీఎం సానుకూల స్పందన మీరు రాస్తున్న ఆర్టికల్స్ అద్భుతంగా ఉంటున్నాయని ముఖ్యమంత్రి కితాబ్ అభివృద్ధి పనులతో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా ముఖ్యమంత్రితో చర్చించిన రాజేందర్ రావుకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో హైదరాబాద్ లోని అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పటిష్టత, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు పలు అంశాలపై ముఖ్యమంత్రితో రాజేందర్ రావు సుదీర్ఘంగా చర్చించారు. కరీంనగర్ పర్యటనకు రావాలని ఆయన ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. రాజేందర్ రావ్ విన్నపానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. జనవరి మొదటి మొదటి వారంలో కరీంనగర్ కు తప్పకుండా వస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తన పర్యటనకు సంబంధించి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో సమన్వయం చేసుకోవాలని రాజేందర్ రావుకు సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత వేగవంతం చేయాలని రాజేందర్ రావు ముఖ్యమంత్రిని కోరారు. ఇప్పటికే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు సాగుతున్నాయని, వివిధ పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో కాంగ్రెస్ పార్టీ పటిష్టత, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేకంగా మాట్లాడడం ఆనందం కలిగించిందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. జనవరి మొదటి నెలలో కరీంనగర్లో పర్యటిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పర్యటనకు సంబంధించి సమన్వయం చేసుకోవాలని సూచించారని చెప్పారు. ఇంకా అనేక విషయాలపై ముఖ్యమంత్రి తో చర్చించానని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

## మెరుగైన విద్యా విధానంతో నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తా




**–నరేందర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి..**

**జహీరాబాద్, డిసెంబర్ 20 (మన వార్తా):** మెరుగైన విద్యా విధానంతో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని, పట్టభద్రులు పరిశోధనల వైపు మొగ్గు చూపవలసిన అవసరం ఉన్నదని కరీంనగర్, అదిలాబాద్, నిజాంబాద్, మెదక్ ఉమ్మడి నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఓ ప్రైవేటు బ్యాంక్విట్ లో జయహో "అల్ఫోర్స్" వేదికగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగం, ఉపాధి సమస్యలు పరిష్కరించడంతో పాటు, పట్టభద్రులు సివిల్స్ , పరిశోధనలు లాంటి ఉన్నత విద్యావ్యవస్థ వైపు దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి 50 వేల ఉద్యోగాలు కల్పిస్తున్నప్పటికి, ముందు ముందు ఇంకా ఉపాధి, ఉద్యోగాల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జహీరాబాద్ పారిశ్రామికంగా అభివృద్ధి చేందుతున్నప్పటికి స్థానికంగా ప్రభుత్వ ఐటిఐ లేకపోవడం విచారకరమని, వెంటనే ఇక్కడ ఐటిఐ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్ తో ప్రైవేటు విద్యాసంస్థలు ఉచిత విధ్యనందిస్తుంటే, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పేద విద్యార్థుల వద్ద ఫీజు పేరుతో 2 వేలు వసూలు చేస్తున్నారని, ఇతర అవసరాల పేరుతో 4 వేల రూపాయల వరకు విద్యార్థులు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారని వెల్లడించారు. కొత్త విద్యా విధానం పేరుతో 10 వ తరగతి బోర్డు పరీక్షను ఎత్తి వేయడం సరైంది కాదని, బీటెక్ అర్హతతో బీఈడీ చెయ్యడానికి అవకాశం ఇచ్చినట్లే, ఎమ్మెస్సీ ప్రవేశానికి అర్హత కల్పించాలని అన్నారు. ఉస్మానియా యూనివర్శిటీ లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని, స్కాలర్షిప్పులు పెంచి పట్టభద్రులు పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. 317 జీఓ బాధితులను ఆదుకోవాలని అన్నారు. ఆయా ప్రభుత్వ విద్యా సంస్థలలో బయటి ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల, ప్రస్తుతం సమ్మె చేస్తున్న సమగ్ర (సర్వ) శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేజీ టు పీజీ విద్యా వ్యవస్థలో పూర్తి అనుభవం ఉందని, గతంలో గెలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీలు నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోలేదని, తనకు పట్టబద్రుల ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మొదటి ప్రాధాన్యత ఓటుతో తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని నరేందర్ రెడ్డి కోరారు.

## కేటీఆర్ పై కేసు నమోదు చేయడం సిగ్గుమాలిన చర్య



**–టిఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్..**

**హనుమకొండ జిల్లా డిసెంబర్ 20(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** కాకతీయ యూనివర్సిటీ లో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఫార్ములా ఈ రేస్ లో కేటీఆర్ పై కేసు నమోదు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి నాయకులను అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలింపు ఈ సందర్భంగా బిఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర మాట్లాడుతూ ఫార్ములా–ఈ రేస్ లో కేవలం కక్షపూరితంగా దుర్మార్గంగా కేటీఆర్ గారిని జైలు పంపించాలనే దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డి ఇవాళ ఏసీబీతో కేసు ఫైల్ చేయించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ రేసును రద్దు చేయడం సిగ్గుచేటని ఫార్ములా ఈ రేస్ ద్వారా టూరిజం, ఇతర వసతుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని కేటీఆర్ మీడియా సమావేశం ద్వారా అన్ని విషయాలు బయట పెట్టడం జరిగింది. మీకు చేతనైతే దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టండి. అంతర్జాతీయంగా జరిగిన బిడ్డింగ్ లో నిర్వాహకులను ఒప్పించి ఫార్ములా ఈ ఈవెంట్ ను తెలంగాణ కి తెచ్చి మరొమారు హైద్రాబాద్ వైపు ప్రపంచం చూసేలా కేటీర్ చేశారు. కేటీఆర్ పైన రేవంత్ సర్కార్ కేసు పెట్టడానికి కారణం ఫార్ములా–ఈ కాదు కాంగ్రెస్ 420 హామీల అమలుపై రేవంత్ సర్కార్ ని ప్రశ్నించినందు. మూసీ ?1.5 లక్ష కోట్ల స్కాం ని బట్టబయలు చేసినందుకు కేసు. సీఎం బావమరిది అక్రమ ?1,137 కోట్ల అమృత్ టెండర్లపై ని బట్టబయలు చేసినందుకు. కొడంగల్ లిఫ్ట్ పేరిట చేస్తున్న ?4000 కోట్ల భారీ కుంభకోణాని బట్టబయలు చేసినందుకు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్,950 మంది ఫుడ్ పాయిజన్ అయితే ఎంతమంది అధికారులపై చర్యలు తీసుకున్నారు. గత రెండు రోజుల క్రితం గురుకుల విద్యార్థులకు పాము కాటేసి ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఎందుకు విచారణ చేపట్టలేదు ఎందుకు అరెస్టు చేయలేదు అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు. అదాని అంబుజా సిమెంట్ ప్లాంట్ పై రేవంత్ సర్కార్ చేసుకున్న చీకటి ఒప్పందంను బయటపెట్టినందుకు. రేవంత్ రెడ్డి నీవు ఎన్ని కుట్రలు చేసిన కేటీఆర్ ని టచ్ చేయలేవు అని హెచ్చరించారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి కేటీఆర్ జోలికి వస్తే నిన్ను తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టనీయం అగ్నిగుండమై మారుతుంది రాష్ట్రం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ,వరంగల్ జిల్లా బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్స్ అరూరి రంజిత్, పిల్లల నాగరాజు,బిఆర్ఎస్వి నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీర స్వామి, రాసురి రాజేష్,మహేష్, రాజు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై,వాహన యజమానులపై కేసులు




**–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..**

ఇల్లంతకుంట డిసెంబర్: 20 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట: మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై,వాహన యాజమానుల పై కేసు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన సుమారు 300 వాహనాలు సీజ్ చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి ఈ చాలాన్ల కింద జరిమాన విధిస్తూ వాహనాలు విడుదల చేయడం జరిగిందన్నారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేయడం వలన ఒక వ్యక్తి మరణించాడని ఆ మైనర్ తల్లిదండ్రులపైన కేసు నమోదు చేయడం జరిగిందని గుర్తు చేసారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణంమై ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేల చట్టాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులకు,వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని 18 సంవత్సరాలు నిండాని పిల్లలు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు. మైనర్ డ్రైవింగ్,రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల,మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిఐ లు,ఎస్ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు కై కృషి చేస్తా



**-ట్రస్మా మద్దతు కోరిన నరేందర్ రెడ్డి..**

**జహీరాబాద్, డిసెంబర్ 20 (మన వార్తా):** ప్రైవేటు విద్యా సంస్థలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల కనీస వేతనం అమలుకు చట్ట సభలో కృషి చేస్తానని, అందుకు మొదటి ప్రాధాన్యత ఓటు తో తనను పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ఎన్నుకోవాల్సిన బాధ్యత కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల పై ఉందని పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ ఉట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో సెంట్ ఫ్రాన్సిస్ హై స్కూల్, బార్ అసోసియేషన్, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ లలో పట్టబద్రులతో కలిసి మాట్లాడారు. రానున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా మద్దతు తెలిపాలని నరేందర్ రెడ్డి ట్రస్మా మద్దతును కోరారు.

# ఏక సభ్య కమీషన్ కు వినతి పత్రం ఇచ్చిన చంద్రశేఖర్



**జహీరాబాద్, డిసెంబర్ 20 (మన వార్తా):** ఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఎ చంద్రశేఖర్ ఎస్సి వర్గీకరణ ఏక సభ్య కమీషన్ ఛైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అత్తర్ కు వినతి పత్రం ఇచ్చారు. చంద్రశేఖర్ ఎనిమిది మాదిగ సంఘాలతో కలిసి ఏకసభ్య కమిషన్ చైర్మన్ ను కలిశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతిని ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కమీషన్ కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేల రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ పై అసెంబ్లీ లో ప్రకటన చేయడం పట్ల మాదిగలంతా హర్షిస్తున్నారని తెలిపారు. ఏకసభ్య కమిషన్ తో ఎస్సీ వర్గీకరణ త్వరితగతిన పూర్తి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ నేతలు సతీష్ మాదిగ, మేరీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలో కౌటిల్య విద్యార్థుల ప్రతిభ



**హన్మకొండ జిల్లా డిసెంబర్20(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను గ్రామ, పట్టణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్-2024 పోటీలో హన్మకొండ పట్టణంలోని వికాస్ నగర్ లో గల కౌటిల్య ది స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు.హన్మకొండ పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అక్టోబర్ 19న జరిగిన యోగా పోటీల్లో కౌటిల్య ది స్కూల్ 8వ తరగతి విద్యార్థులు శశి కుమార్, సాత్విక్ లు ట్రెడిషనల్ యోగా,రిథమిక్ యోగా విభాగాల్లో మొదటి స్థానాల్లో గెలుపొంది, సరూర్ నగర్ లో జరగబోయే రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికయ్యారు. వారికి యోగ శిక్షణ ఇచ్చిన యోగా మాస్టర్ జీవన్ ను,విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అశోక్ రెడ్డి,ప్రిన్సిపల్ శాలిని,డైరెక్టర్ వర్మ, ఉపాధ్యాయులు అంజనీ అభినందించారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**ఇల్లంతకుంట డిసెంబర్: 20 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట: నూతన సీపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సీపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి డిమాండ్ చేశారు.మండలంలోని వెల్జీపూర్ గ్రామంలో భోజన వీరామ సమయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విదంగా సీపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి రెండు లక్షల ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత21వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్ లు ఇచ్చారాని,దశాబ్దాకాళంగాఅపరిష్కృతంగా పండితులకు ప్రమోషన్ లు ఇచ్చారాని,బదిలీలు జరుపాలని ఉద్యోగ పెను భూతమైన సీపిఎస్ ను రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు కట్నపల్లి స్వామి రెడ్డి,డీటీఎఫ్ నాయకులు దొమ్మాటి మధు గౌడ్,అనురాధ,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి



**ఇల్లంతకుంట డిసెంబర్: 20 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కార్యక్రమంలో శుక్రవారం రోజున 7 గురు లబ్ధిదారులకు సుమారు రు.2 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి మాట్లాడుతు వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి,కోఆపరేటివ్ మాజీ అధ్యక్షులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,డైరెక్టర్లు మచ్చ రాజేశం, నర్సింహా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్,సంతోష్,బాబు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ వహించాలి, డిఇఓ రమేష్ కుమార్



**డిసెంబర్ 20 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, తర్నికల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనం, వంట సరుకులు, కూరగాయలు తనిఖీ చేసి శుచి, శుభ్రత తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలు, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదుల్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూపాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్లు, వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు.విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, శుద్ధి చేసిన నీటిని అందించాలని సూచించారు.విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. పాఠశాలలకు సమయపాలన పాటించాలని ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను డిఇఓ పరిశీలించారు.డిఇఓ వెంట కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్ ఉన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించిన జూలూరి రమేష్ బాబు



**డిసెంబర్ 20 మనవార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో శుక్రవారం ఉదయం 10 గంటలకు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగావాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ జూలూరి రమేష్ బాబు హాజరయ్యారు.వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడు బాదం రాఘవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ కల్మిచర్ల రమేష్, జోన్ చైర్మన్ చిదిరె శ్రీనివాసులు, నీల లింగం, గుగ్గిళ్ళ శంకర్ , ప్రధాన కార్యదర్శి నీల కోటీశ్వర్, కోశాధికారి మాచిపెద్ది రవికుమార్,వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి నీలా స్రవంతి, కోశాధికారి మాచిపెద్ది కల్పన, వాసవి క్లబ్ సభ్యులు చిగుళ్లపల్లి శ్రీధర్, కొండూరు కృష్ణయ్య, నారాయణరాజు,మాచిపెద్ది అశోక్, కల్వ ఆంజనేయులు, జూలూరు రవి, పోల ప్రవీణ్, జూలూరి ప్రకాష్, శివ్వ రాఘవేందర్,పాపిశెట్టి రవి, జూలూరి వీరేష్, జూలూరు విజయకుమార్, బాదం హరీష్,దాచేపల్లి తిరుపతయ్య,జూలూరి వినీల్ బాదం వెంకటేశ్వర్లు , వీరబొమ్ము శ్రీధర్,మరియు వనిత క్లబ్ సభ్యులు జూలూరి మౌనిక, నీల సునీత, దాచేపల్లి రోజా, మాచిపెద్ది లావణ్య, గంప శ్రీదేవి, చామల నిర్మల, శివ్వ పద్మ,వీరమల్ల శాంతి ,పూరి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ హాస్టల్ బాలికల సమస్యలు పరిష్కరించాలి



**-బొజ్జ హేమంత్ ఆత్మకూరు మండలం ఇంచార్జ్..**

**డిసెంబర్20టీ హన్మకొండ జిల్లాటీఆత్మకూరు మండలం (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)టీ** ఈరోజు ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం ముందు విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం జిల్లా కమిటీ సభ్యుడు మరియు ఆత్మకూరు మండలం ఇంచార్జ్ బొజ్జ హేమంత్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ పూర్తి మద్దతు తెలుపుతుందని వెంటనే వారి సమస్యలను ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని అలాగే కేజీబీవీలో మౌలిక వసతులు కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అలాగే వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాన్ని, ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే కేజీబీవిల్లో సమస్యలను వెంటనే స్థానిక విద్యాశాఖ అధికారులు తనిఖీ చేసి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు బొచ్చు ఈశ్వర్, కోగిల సాయితేజ , యశ్వంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రారంభమైన 'ఆహా' టిఫిన్ సెంటర్ రుచి చూస్తే వావ్ అనాల్సిందే



**వేములవాడ డిసెంబర్ 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
నూతన 'ఆహా' టిఫిన్ సెంటర్ వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ బతుకమ్మ తెప్ప ఆవరణలో శుక్రవారం ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవానికి పట్టణంలోని ప్రముఖ నాయకులు, పాత్రికేయులు,వ్యాపార వేత్తలు హాజరయ్యారు. ఈ 'ఆహా'టిఫిన్ సెంటర్ లో ఉదయం టిఫిన్స్, మధ్యాహ్నం బగారా రైస్, చేపల పులుసు, నాటు కోడి కూర, చికెన్ బిర్యాని, వంటి రుచికరమైన పదార్థాలతో పాటు మరెన్నో రుచికరమైన వంటలను అతిథులు ఆస్వాదించవచ్చని రుచి చూస్తే వావ్ అనాల్సిందేనని ఆహా టిఫిన్ సెంటర్ నిర్వాహకులు ఎండి.రఫీక్ పాశం భాస్కర్ రెడ్డి తెలిపారు. వీటిని అతిథులకు నాణ్యత, పరిశుభ్రతతో పాటు రుచికరమైన భోజనాన్ని కస్టమర్లకు అందిస్తామని అన్నారు.


## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ జర్పుల రాధకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య గుప్త చారి

# టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**డిసెంబర్ 20 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోనిఎక్వాయిపల్లి గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్, డాక్టర్ భావన ప్రారంభించి స్వయంగా 333 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగింది.కడ్తాల మండలంలో నల్గోవ రోజు ఎక్వాయిపల్లి లో వైద్య శిబిరం సందర్శించిన అనంతరం మహాత్మా గాంధీజి కి పుల మాలలు వేసిన డిసిసిబి జిల్లా డైరెక్టర్ పి ఏ సి ఎస్. చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు జోగు వీరయ్య మాట్లాడుతూ వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం సుర్ణావకాశం అలాగే ప్రైవేట్ దవాఖానలో వేలకు వేల రూపాయలు చెల్లించాలి కానీ ఉచితంగా నాణ్యత మైన మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు అదేవిధంగా గ్రామస్థులుఉప్పల వెంకటేష్ దశరథ్ నాయక్ లి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముత్యాలు, సత్తయ్య, బిక్షపతి, చంద్రయ్య, సాయిలు, వెంకటరెడ్డి, జంగయ్య, నర్సింహ, వెంకటయ్య, సత్యనరి, శేకర్, జగదీష్, శేకర్, శివ, కృష్ణయ్య, అంజయ్య, వంశీ, శంకర్, శ్రీశైలం, సత్యనరి, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని కాలనీలు...



**జమ్మికుంట, డిసెంబర్ 20( మన వార్త ప్రతినిధి):**
నేడు జమ్మికుంట పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ ఏ ఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ ఉప కేంద్రంలో మరమత్తుల కారణంగా నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు,మసీద్ ఏరియా, హౌసింగ్ బోర్డ్ కాలనీ, దుర్గా కాలనీ,పంచముఖ హనుమాన్ కాలనీ, మోత్కులగూడెం,బాల హనుమాన్ టెంపుల్,అంబేద్కర్ కాలనీ,పాత మార్కెట్ ఏరియా లలో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యుత్ అంతరానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## డి స్కబ్ ,చైర్మన్ కొండూరి రవీందర్రావు పరామర్శ



**గంభీరావుపేట డిసెంబర్ 20 మన వార్త ప్రతినిధి**
ముచ్చర్ల గ్రామంలో మాజీ ఎంపీటీసీ వంగ స్వప్న రవీందర్ రెడ్డి, తండ్రి కిష్టారెడ్డి గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఈరోజు డిస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు పరామర్శించారు.

## ఎస్సై నరేష్ కృషిని అభినందిస్తున్న ప్రయాణికులు



**జహీరాబాద్, డిసెంబర్ 20 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం ఎస్ఐ నరేష్ ను వాహన చోదకులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఝరాసంఘం మండలం మాచునూర్ గ్రామ శివారు కుప్పానగర్, ఝరాసంగం వరకు రోడ్డుపై ఉన్న ప్రమాదకరమైన గుంతలతో ఇబ్బందులు పడుతున్న వాహన చోధకులకు ఊరటనిచ్చారు. రోడ్డుపై ఏర్పడిన గుంతలను పోలీసు సిబ్బందితో కలిసి కంకర, డాంబర్ వేయించి రోడ్డు మరమ్మత్తులు చేయించారు. రోడ్డుపై గుంతలు ఉండడంతో ఆటోలలో, కారు లలో, ద్విచక్రవాహనాల పై ప్రయాణించే వృద్ధులు, గర్భిణీ మహిళలు, రోగులు తీవ్ర అవస్థలకు గురవుతుంటారు. వాహనదారుల నిర్లక్ష్యంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని గమనిస్తూనే, రోడ్డు పై పడ్డ గోతులు కూడా కారణమే అని గమనించి, తాత్కాలిక మరమత్తులు చేయించారు. వాహనాలను జాగ్రత్తగా నడపాలని వాహన చోదకులకు ఎస్సై నరేష్ సూచించారు.

## 20 మంది బీద కుటుంబ వితంతువులకు చీరల పంపిణీ

**-క్రిస్మస్ పర్వదినం సందర్భంగా**



**హుజూర్ నగర్ డిసెంబరు 20. మన వార్త**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామము నందు ఉన్న కృప కల్వరి ప్రార్థన మందిరము నందు బ్రదర్ మాదవరపు రామకృష్ణ మరియు శ్రీ చరణి దంపతుల ఆధ్వర్యములో క్రిస్టమస్ పర్వదినం సందర్భముగా 20 మంది బీద కుటుంబంలొ వితంతువులకు చీరల పంపిణీ చేశారు.బీదలను కరుణించు వారు దేవునికి అప్పిచ్చు వారు అని బ్రదర్ రామకృష్ణ దేవుని వాక్యాన్ని అందించారు.గరిడేపల్లి మండల అధ్యక్షుడు పాస్టర్ సంద్రపంగు ప్రసాద్ ఆధ్వర్యంలోఈ కార్యక్రమము నిర్వహించారు.ముఖ్య అతిదిగా హుజూర్ నగర్ నియోజక వర్గ అధ్యక్షులు పాస్టర్ శామ్యూల్ గుండు పాలుపోంది దేవుని ప్రేమను నిస్వార్థంగా చేస్తూ బీదలకు సేవ చేస్తున్న రామకృష్ణ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేసారు జ్యోతిబాబు, శంబయ్య పాలిపొందినారు.

## హిందూ ధర్మాన్ని కించపరిస్తే తిరుగుబాటు తప్పదు

**-హిందూ ఐక్యవేదిక డిమాండ్.**



**జమ్మికుంట, డిసెంబర్ 20( మన వార్త ప్రతినిధి):**
హిందువులపై,హిందూ ధర్మంపై, మన సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీస్తున్న కొన్ని మతసంస్థలు వారి పద్ధతులు మార్చుకోకపోతే హిందూ సమాజం తిరుగుబాటు చేస్తుందని జమ్మికుంట హిందూ ఐక్యవేదిక డిమాండ్ చేసింది.జమ్మికుంట పట్టణంలోని వర్తక సంఘం ఫంక్షన్ హాల్ లో శుక్రవారం హిందూ ఐక్యవేదిక మరియు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి పలువురి అభిప్రాయాలను వ్యక్తపరిచి,సమాజంపై చులకన చేసే వారిని సహించేది లేదని అన్నారు. అదేవిధంగా మన ప్రాంతంలో హిందూ దేవాలయాల్లో కానీ, హిందూ సంస్థలు కానీ, అయ్యప్ప, హనుమాన్ మాలదారులు ఏ కార్యక్రమాలు చేపట్టినా ప్రజలు ఆ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పలు వక్తలు హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు గుండా వరప్రసాద్, ఆకుల రాజేందర్,ఎలిమిలి రాజేంద్రప్రసాద్,సిరిమల్ల జయేందర్,డింగరి రవికుమార్, శీలం శ్రీనివాస్ ,సముద్రాల వరప్రసాద్,కపర్తి శర్మ,దుర్గా శర్మ, ఆవాల రాజారెడ్డి,బుర్ర శివయ్య, ఉప్పుల శ్యామ్,ఎక్కడి రగోతంరెడ్డి, కేతిపల్లి మాధవరెడ్డి, కనబోయిన గోపీనాథ్, కొండ్ల నాగేష్, బచ్చు శివకుమార్, యమసాని సమ్మయ్య, దాసరి రవీందర్, పోతిరెడ్డి నాగయ్య, గర్రెపల్లి నిరూపమారాణి, నాగపూర్ విజయ్, కురుమిళ్ళ అశోక్, శివానందం తదితరులు పాల్గొన్నారు.

# 7100 పత్తి ధర..

**జమ్మికుంట, డిసెంబర్ 20( మన వార్త):**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం పత్తి ధర 7100 పలికింది.మార్కెట్ యార్డుకు 15 వాహనాలలో 136 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకొని రాగా గరిష్ట ధర రూ.7100, కనిష్ట ధర రూ .6600 పలికింది. 05 క్వింటాల బస్తాల పత్తిని విక్రయానికి రాగా గరిష్ఠ ధర రూ.6500, కనిష్ఠ ధర రూ. 6000 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. క్రయ విక్రయాలను మార్కెట్ కార్యదర్శి మల్లేశం పర్యవేక్షించారు. తేమ లేకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.శనివారం,ఆదివారం మార్కెట్ కు సాధారణ సెలవులని,తిరిగి సోమవారం మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు జరుగుతాయని తెలిపారు.

## వైన్స్ లావాదేవీలలో అవకతవకలు...

**ఇల్లంతకుంట డిసెంబర్: 20 ( మనవార్త ప్రతినిధి బొంగోని రాజు )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని పొత్తూరు గ్రామంలోని మల్లికార్జున వైన్స్ లో లావాదేవీల లో అవకతవకలు బండి చైతన్య ఓనర్ వచ్చి లెక్కలు చూడడం వలన స్టాక్ ఎంత ఉన్నది అమౌంట్ ఎంత అని అడిగేసరికి 32 లక్షల చిల్లర తేడా రావడం క్యాషియర్ గా ఉన్న వ్యక్తిని నిలదీసి అడగడంతో స్కానర్ ని చేంజ్ చేసి నా సొంత అకౌంట్ కు డబ్బులు పడేలా చేసుకున్నానని తెలిపాడని అన్నారు.ఇంకా సమాచారం తెలియాల్సి ఉన్నది క్యాషియర్ గా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తుల పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశానని ఓనర్ తెలిపారు.నమ్మితే నట్టేట ముంచారని లబో దిబో అంటున్న ఓనర్.

## స్వచ్ఛభారత్ మరియు హరితహారం పై విద్యార్థి విద్యార్థులకుఅవగాహన కార్యక్రమం




**హుజూర్ నగర్ డిసెంబర్ 20 మన వార్త**
హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బి.ఎస్.సి వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు స్వచ్ఛ భారత్ మరియు హరితహారం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. డిసెంబర్ 20న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు సిబ్బందితో కలసి పర్యావరణ శుభ్రతకు సంబంధించిన చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమ ప్రధాన అంశాలలు విద్యార్థులు పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. శుభ్రతపై అవగాహన పెంచేందుకు ప్లకార్డులు, పోస్టర్లు, బొమ్మల ప్రదర్శనలు చేశారు. కాల్చడం ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు మరియు మురికిని దూరం చేయడం వంటి చర్యలు చేపట్టారు.చెట్ల పెంపకం పర్యావరణ సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. పాఠశాల పరిసరాల్లో కొత్త మొక్కలు నాటడం జరిగింది. విద్యార్థులు హరితహారం ద్వారా పర్యావరణానికి సహకరించే దిశగా తమ కృషిని ప్రదర్శించారు.కార్యక్రమం వాళ్ళ విద్యార్థులు నేర్చుకున్న ఫలితాలు పాఠశాల విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరిగింది.యువ విద్యార్థుల్లో సామాజిక బాధ్యతాభావం పెంపొందించబడింది.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా మారడంతో పాటు పచ్చదనంతో నిండాయి.కార్యక్రమంలో పాల్గొన్న వారు జి అనిత డి. అన్మిషాసిహెచ్. వర్షిత రెడ్డి, ఈ. అశ్విని, ఎస్. దీక్షిత, జి. దివ్య, జి. లావణ్య డి.నేహా.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



**హుజూర్ నగర్ డిసెంబర్ 20 మనవార్త**
హుజూర్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా జరుపుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్లను అర్హులైన నిరుపేదలకు మాత్రమే దక్కేల చూడాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్ మరియు ప్రజా కళాకారుడు బాదే నరసయ్యలు సర్కార్ ను డిమాండ్ చేస్తూ హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాల పేర్లు కూడా ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్ లో పొందుపరిచారనీ అటువంటి కుటుంబాల వారికి ఇండ్లు మంజూరు చేయకూడదనీ ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యం ఉండకూడదనీ పేర్కొన్నారు. అంతేగాకుండా గతంలో ఇండ్లు పొందిన వారికి మరియు గతంలో సొంతంగా ఇండ్ల నిర్మాణం మొదలుపెట్టి పూర్తి చేసిన ఇండ్లకు,వివిధ స్థాయిలలో కట్టిన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చోటు కల్పించకూడదన్నారు. దివ్యాంగులు, వితంతువులు, అనాధలు మరియు ఒంటరి మహిళలలో అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంక్షేమ సంఘం హుజూర్ నగర్ డివిజన్ కార్యదర్శి పందిరి ఎల్లారెడ్డి మరియు ప్రపంచ మానవ హక్కుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దార మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

**జమ్మికుంట, డిసెంబర్ 20( మన వార్త ప్రతినిధి):**
రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో మడిపెల్లి కార్నల్ వద్ద రెండు ఇసుక ట్రాక్టర్లు అనుమానాస్పదంగా కనిపించడంతో వాటిని తనిఖీ చేయగా వాటికి సంబంధించిన అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తిస్కెళ్తున్నారని గమనించి పోలీస్ లు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తనుగుల గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ జూకంటి కమల్ కుమార్ పై కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

## విడుదల 2 రివ్యూ.. విజయ్ సేతుపతి సినిమా ఎలా ఉందంటే



పెరుమాళ్‌గా విజయ్ సేతుపతి నటన అద్భుతం.. అసలు నటిస్తున్నట్లు కాకుండా అలా సహజంగా కనిపించాడు స్క్రీన్ మీద. పార్ట్ 1తో పోలిస్తే ఇందులో సూరి పాత్రకు నిడివి తక్కువే. కానీ ఉన్న సన్నివేశాల్లో మాత్రం అత్యంత సహజంగా నటించాడు. మహాలక్ష్మిగా మంజు వారియర్ పాత్ర ఎంతో ఉన్నత భావాలతో సాగుతుంది. ఆమె కూడా అద్భుతంగా నటించారు. గౌతమ్ మీనన్, కిషోర్ అంతా నిడివి తక్కువైనా వాళ్ల పరిధుల మేరకు బాగా నటించారు.టెక్నికల్ టీం:విడుదల 2 కు ప్రధానమైన బలం సంగీతం. ఇళయరాజా ఇచ్చిన బ్యాగ్రౌండ్ స్కోర్ ఈ కు ప్రాణం. చాలా సన్నివేశాల్లో ఆయన ఇచ్చిన ఆర్ఆర్ కు బాగా నిలబెట్టింది. ముఖ్యంగా ఇంటర్వెల్ సీన్‌లో. అలాగే వేల్ రాజ్ కెమెరా వర్క్ కూడా అద్భుతంగా ఉంది. అడవుల చుట్టూనే కథ తిరుగుతుంది కాబట్టి టోగ్రఫీ కీలకం. ఎడిటర్ చాలా వరకు ట్రిమ్ చేసుంటే బాగుండేదేమో అనిపించింది కానీ దర్శకుడు ఛాయిస్ కాబట్టి ఏమనలేం. ఇక వెట్రి మారన్ రాసుకునే కథలు ఎలా ఉంటాయో తెలుసు. ఇది అంతే.. పూర్తిగా సహజంగా సాగుతుంది. వాస్తవిక అంశాలతో సాగే కథ ఇది.